క్లుప్తంగా

ప్లాస్టిక్ గోడౌన్‌లో అగ్ని ప్రమాదం

- రూ.10 లక్షల ఆస్తినష్టం



అక్కిరెడ్డిపాలెంలో అగ్నికి ఆహుతవుతున్న ప్లాస్టిక్ సామగ్రి గోడౌన్

పెందుర్తి: మండలంలోని గుర్రంపాలెం పంచాయతీ అక్కిరెడ్డిపాలెంలో ఓ ప్లాస్టిక్ సామగ్రి నిల్వ ఉంచే గోడౌన్ అగ్నికి ఆహుతైంది. బాధితుడు, స్థానికుల కథనం ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన వినోద్ బెనర్జీ అక్కిరెడ్డిపాలెం ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఓ గోడౌన్‌లో ప్లాస్టిక్ సామగ్రి నిల్వ చేసుకుని హోల్‌సేల్ వ్యాపారులకు సరఫరా చేస్తుంటాడు. గురువారం మధ్యాహ్నం గోడౌన్‌లోని సిబ్బంది మినీ గ్యాస్ స్టవ్‌పై వంట చేసుకుని ఆపడం మరిచిపోయారు. దీంతో స్టవ్ పేలిపోయి సమీపంలోనే ఉన్న ప్లాస్టిక్ సామగ్రికి నిప్పు అంటుకుని గోడౌన్ మొత్తం తగలబడిపోయింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే సబ్బవరం అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. అప్పటికే గోడౌన్ పూర్తిగా దగ్ధమైంది. సుమారు రూ.10 లక్షల సామగ్రి కాలిపోయిందని గోడౌన్ నిర్వాహకుడు వినోద్ బెనర్జీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

అప్పన్నను దర్శించుకున్న న్యాయశాఖ ముఖ్యకార్యదర్శి



కప్పస్తంభానికి మొక్కుకుంటున్న సత్యప్రభాకర్ దంపతులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామిని గురువారం రాష్ట్ర న్యాయశాఖ ముఖ్య కార్యదర్శి సత్య ప్రభాకర్ సతీ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అంతరాలయంలో వారి పేరిట స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనం ఇచ్చారు. ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రసాదాన్ని ఏఈవో భ్రమరాంబ అందజేశారు.

సీఎం సభకు తరలిరండి



మాట్లాడుతున్న కొలుసు ఈశ్వరరావు

సింహాచలం: సంగివలసలో శనివారం జరిగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తరలి రావాలని 98వవార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొలుసు ఈశ్వరరావు పిలుపునిచ్చారు. అడవివరంలోని ప్రైవేటు కల్యాణ మండపంలో గురువారం పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2024 ఎన్నికల శంఖారావాన్ని సంగివలస సభ నుంచే మోగించనుండడంతో సభకు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో 98వవార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి ఎర్ర వరహానరసింహం, అడవివరం కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి, పార్టీ నాయకులు నడింపల్లి రామరాజు, లంక సత్తిబాబు, వరదా నరసింహమూర్తి, ఎస్.కృష్ణ, టి.రాము, కిషోర్, పి.సూరిబాబు, ఎస్.అప్పారావు, వర్మ, లండ రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల వినతి



ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌కు వినతిపత్రం అందిస్తున్న ఆర్టీసీ కార్మికులు

పరవాడ: ఆర్టీసీ కార్మికులపై యాజమాన్యం ఒత్తిడి పెంచిందని విశాఖ జిల్లా ఆర్టీసీ డిపో కార్మికులు ఆరోపించారు. టీబీసీ పాయింట్లలో కాకుండా ఎక్కడపడితే అక్కడ చెకింగ్ చేయడం ద్వారా కండక్టర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సమస్యలపై గురువారం ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేయాలని కార్మికులు ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌ను కోరారు.

మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్
- పరవాడలో ఘనంగా నాలుగో విడత ఆసరా సంబరాలు



డ్వాక్రా మహిళలకు వైఎస్సార్ ఆసరా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్

పరవాడ: మహిళా సాధికారతే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. పరవాడ సర్పంచ్ సిరపరపు అప్పలనాయుడు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైఎస్సార్ ఆసరా నాలుగో విడత కార్యక్రమాన్ని సంతబయలులో గురువారం అట్టహాసంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అదీప్‌రాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల ఆర్థిక పురోగతికి ఎనలేని కృషి చేస్తున్నారని చెప్పారు.

రూ. 105.81 కోట్లు జమ

నియోజకవర్గంలోని 2,614 స్వయం సహాయక సంఘాల్లోని 27,469 మంది మహిళలకు ప్రభుత్వం రూ.105.81 కోట్లను నాలుగో విడత వైఎస్సార్ ఆసరాగా అందించిందని చెప్పారు. పరవాడ మండలంలో 1141 మంది డ్వాక్రా సంఘాల పరిధిలోని 12,622 సభ్యులకు రూ.12.88 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. మండలంలో నాలుగు విడతలుగా డ్వాక్రా సంఘాలకు రూ. వైఎస్సార్ ఆసరా కింద రూ 51.64 కోట్లు ప్రభుత్వం అందించిందని చెప్పారు. ప్రజా సంకల్ప యాత్రలో డ్వాక్రా మహిళల రుణాలు మాఫీ చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రుణాలు మాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు మహిళలను మోసం చేశారని దుయ్యబట్టారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి స్థిరపడాలన్నదే సీఎం జగనన్న ధ్యేయమని చెప్పారు. అందువల్ల ఏ పథకం మంజూరు చేసినా మహిళల పేరుతోనే అందిస్తున్న విషయాన్ని మహిళలు గుర్తించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మహిళలంతా అండగా నిలిచి మరో సారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ఎమ్మెల్యే అదీప్‌రాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకులతో కలిసి జంబో చెక్ అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పైల సన్యాసిరాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, వైస్ ఎంపీపీలు బి.నాగేశ్వరావు, బి.అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు, మండల జేసీఎస్ కన్వీనర్ వెన్నల సన్యాసిరావు, పైల అప్పలనాయుడు, ఎంపీడీవో వి.హేమసుందర్రావు, ఏపీఎం కనకమ్మ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ ముఖ్య నాయకులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

స్వయం ఉపాధికి ఊతం



నేను ధర్మారాయుడుపేటలో స్వయం సహాయక సంఘ సభ్యురాలిగా ఉన్నాను. డ్వాక్రా సంఘాలకు ఇచ్చిన రుణ మాఫీ హామీని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేయడం ఆనందంగా ఉంది. మూడు విడతలుగా ప్రభుత్వం బ్యాంకులో జమ చేసిన వైఎస్సార్ ఆసరా సొమ్ము రూ. 30 వేలతో కుట్టు మిషన్, పిండిమిల్లు కొనుగోలు చేసి వాటిపై వచ్చిన ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకొంటున్నాను. మహిళా సంక్షేమానికి సీఎం జగన్ అందిస్తున్న ప్రోత్సాహాన్ని మరువలేను.

– జయలక్ష్మి, ధర్మారాయుడుపేట

మహిళలకు ఆర్థిక ఊతం



నేను శ్రీ సత్యసాయి స్వయం సహాయక సంఘంలో సభ్యురాలిగా ఉన్నాను. నాకు వచ్చిన రూ.17,500 ఆసరా సొమ్ముతో అరటి తోట సాగుకు పెట్టుబడిగా పెట్టాను. వ్యవసాయం ద్వారా వచ్చిన సొమ్ముతో నా కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాను. మూడు విడతలుగా వచ్చిన ఆసరా సొమ్ము నా కుటుంబానికి అనేక విధాలుగా ఉపయోగపడింది. గత ప్రభుత్వం మహిళలను మోసం చేసింది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు.

– తట్టా భూలక్ష్మి, తానాం

సీఎంకు రుణపడి ఉంటాం



నాకు మూడు విడతలుగా వచ్చిన ఆసరా సొమ్మును వ్యవసాయ పెట్టుబడులకు ఉపయోగించాను. వ్యవసాయంతో పాటు ఆశ వర్కరుగా పనిచేస్తున్నాను. వైఎస్సార్ ఆసరా ద్వారా చేస్తున్న వ్యవసాయం ద్వారా వచ్చిన ఆదాయం, ఆశావర్కరుగా పొందుతున్న జీతంతో కుటుంబాన్ని సాఫీగా పోషించుకుంటున్నాను. భర్త మరణానంతరం వైఎస్సార్ ఆసరా కుటుంబాన్ని మంచిగా ఆదుకొంది. మా లాంటి నిరుపేద మహిళలను ఆదుకున్న జగనన్న రుణం ఎన్నటికీ తీర్చుకోలేం.

– వెన్నల లక్ష్మి, వెన్నలపాలెం

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు



కోట్నివానిపాలెంలో మంచినీటి పథక పనులకు శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్



గొరపల్లి రూరల్ వెల్‌నెస్ సెంటర్‌లో సౌకర్యాలపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్, సర్పంచ్ శ్రీను

- ఎమ్మెల్యే అదీప్‌రాజ్
- పలు పంచాయతీల్లో రూ.5.50 కోట్ల పనులకు శంకుస్థాపన

పెందుర్తి: సంక్షేమం..అభివృద్ధి రెండు కళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. నియోజకవర్గాన్ని సంక్షేమంతో పాటు అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నామన్నారు. మండలంలోని గొరపల్లి, గవరపాలెం, పినగాడి, పెదగాడి పంచాయతీల్లో గురువారం దాదాపు రూ.5.50 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా అదీప్‌రాజ్ మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో నియోజకవర్గంలో ఎనలేని అభివృద్ధి సాధించామన్నారు. ప్రతీ పల్లెను ప్రగతి పథంలో నిలవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సంకల్పం అన్నారు.

ప్రారంభోత్సవాలు.. శంకుస్థాపనలు

- పినగాడిలో నూతనంగా రూ.25 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని, రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, రూ.20.08 లక్షలతో నిర్మించిన రూరల్ వెల్‌నెస్ కేంద్రాన్ని ప్రారంభించారు. రూ.21లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు.
- పినగాడిలో రూ.80 లక్షలతో, కోట్నివానిపాలెంలో రూ.40 లక్షలతో నిర్మించనున్న మంచినీటి పథకాల పనులకు శ్రీకారం చుట్టారు.
- గొరపల్లిలో రూ.23.94 లక్షలతో నిర్మించిన రూరల్ వెల్‌నెస్ సెంటర్, గొరపల్లి ఎస్సీ కాలనీలో రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ డ్రైన్లను ప్రారంభించారు.
- రూ.80 లక్షల నిధులతో గొరపల్లి, కరకవానిపాలెంలో నిర్మించనున్న మంచినీటి పథకాలకు శంకుస్థాపన చేశారు.
- గవరపాలెంలో రూ.24లక్షలు, గొల్లలపాలెంలో రూ.40 లక్షలతో నిర్మించనున్న మంచినీటి పథకాలకు శంకుస్థాపన చేశారు.
- పెదగాడిలో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, రూ.25 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బయిలపూడి భగవాన్ జయరాం, ఎంపీపీ మధుపాడ నాగమణి, జెడ్పీటీసీ ఉప్పిలి దేవి, సర్పంచ్‌లు బయిలపూడి వెంకటలక్ష్మి, గొరపల్లి శ్రీను, కొయిలాడ శ్రీను, కేసుబోయిన లావణ్య, వైస్ ఎంపీపీ చిరికి దేముడు, ఎంపీడీవో కె.వసంత, నాయకులు బొబ్బర ముకుందరావు, గొరపల్లి అప్పలనాయుడు, కోట్ని రాజారావు, గొరపల్లి సన్యాసిరావు, కోట్ని శ్రీనివాసరావు, సాలాపు రమేష్, బండారు సింహాచలం, కేసుబోయిన త్రినాథ్, కొరుబిల్లి కనకరాజు, నరసింగరావు, కృష్ణ, గణేష్, సచివాలయం, వైద్య సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఉత్తమ ఏఈఆర్‌వోగా సబ్బవరం తహసీల్దార్



కలెక్టర్ మల్లికార్జున నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న తహసీల్దార్ సత్యనారాయణ

సబ్బవరం: ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఉత్తమ సేవలందించినందుకు గానూ సబ్బవరం తహసీల్దార్ సత్యనారాయణకు ఉత్తమ ఏఈఆర్‌వో గుర్తింపు లభించింది. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున చేతుల మీదుగా అవార్డుతో పాటు రూ. 10 వేల నగదు బహుమతి అందుకున్నారు. పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 31 నుంచి 68 పోలింగ్ స్టేషన్ల వరకూ సత్యనారాయణ ఏఈఆర్‌వోగా వ్యవహరిస్తున్నారు. 2023లో కూడా ఈ అవార్డు అందుకున్నారు. ఆయన్ను కార్యాలయ సిబ్బంది సత్కరించారు.

బొగ్గులారీ బోల్తా



బోల్తాపడిన బొగ్గు లారీ

పరవాడ: సోమునాయుడుపాలెం వంతెన వద్ద గురువారం బొగ్గు లారీ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగక పోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

అప్పన్నకు ఘనంగా ఆర్జిత సేవలు



స్వర్ణపుష్పాలతో స్వామికి పూజ నిర్వహిస్తున్న అర్చకుడు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి గురువారం ఆర్జిత సేవలు వైభవంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ మూర్తులు గోవిందరాజ స్వామి, శ్రీదేవి, భూదేవిను అలంకరించి కల్యాణ మండపంలోని వేదికపై అధిష్టింపజేశారు. 108 స్వర్ణసంపెంగ పుష్పాలతో స్వామికి అష్టోత్తర శత నామావళి పూజ చేసి విశేషంగా హారతి అందజేశారు.ఉభయదాతలకు స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదం అందజేశారు.

- శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి గురువారం ఉదయం 9.30గంటల నుంచి నిత్యకల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ మూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను ఆలయ కల్యాణ మండపంలోని వేదికపై వేంచేయజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు తదితర ఘట్టాలతో కల్యాణం కమనీయంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



అంతకాపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ నారాయణమూర్తి

సబ్బవరం: వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం మంచి మద్దతు ధర కల్పించిందని అంతకాపల్లి సర్పంచ్ సర్వవరపు నారాయణమూర్తి అన్నారు. మండలంలోని అంతకాపల్లి,రాములమ్మ పాలెం గ్రామాల్లో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. చిన్న, సన్న కారు రైతులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వరికి మంచి ధర కల్పిస్తుండటం వల్ల ధాన్యాన్ని దళారులకు ఇవ్వకుండా రైతు భరోసా కేంద్రాల్లో విక్రయించుకోవాలని పేర్కొన్నారు. రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు రైతు భరోసా కేంద్రాల్లోనే అందుబాటులో ఉంచారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాల నాయుడు, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రావణి, జానకి, పీఏసీఎస్ సిబ్బంది దేముడు బాబు,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విశేషంగా పునర్వసు నక్షత్ర హోమం



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని గురువారం సింహగిరిపై గంధార వద్ద ఉన్న ప్రాచీన రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయస్వామి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి ఆలయ ప్రాంగణంలో వేంచేయజేశారు. హోమగుండం వద్ద విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, మండపారాధన, హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలను ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్ ఘనంగా నిర్వహించారు. దేవస్థానం ఈవో శ్రీనివాసమూర్తి, ట్రస్ట్‌బోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు, సంపంగి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మరింత చేరువగా ఫైబర్ నెట్ సేవలు



కేబుల్ ఆపరేటర్లకు అవగాహన కల్పిస్తున్న మార్కెటింగ్ మేనేజర్ సతీష్ రెడ్డి

సబ్బవరం: ఏపీ ఫైబర్ నెట్ సేవలు తక్కువ ధరకే గృహ వినియోగదారులకు అందనున్నాయని ఫైబర్ నెట్ జిల్లా మార్కెటింగ్ మేనేజర్ ఆర్వీ సతీష్ రెడ్డి తెలిపారు. సబ్బవరంలో గురువారం కేబుల్ ఆపరేటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్య జీవితంలో ప్రతి ఒక్కరికీ ఇంటర్నెట్ అవశ్యమైందన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం అతి తక్కువ ధరకే ఇంటర్నెట్ సౌకర్యం అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు. ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించడంలో కేబుల్ ఆపరేటర్లు కీలక భూమిక పోషించాలన్నారు. కార్యక్రమంలో నెట్‌వర్క్ మేనేజర్ వేణు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు



రాంపురం బైపాస్ వద్ద ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగిస్తున్న ఏసీపీ రాజీవ్‌కుమార్

పెందుర్తి: రోడ్డు ప్రమాదాలను పూర్తిస్థాయిలో తగ్గించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ట్రాఫిక్ విభాగం ఏసీపీ జి.రాజీవ్‌కుమార్ చెప్పారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ మాసోత్సవాల్లో భాగంగా గురువారం పెందుర్తి మండలం రాంపురం సమీపంలోని అనకాపల్లి–ఆనందపురం బైపాస్ వద్ద అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాల నియంత్రణ కష్టం కాదన్నారు. పోలీస్ సిబ్బందికి వాహనదారులు సహకరిస్తేనే ప్రమాదాలను అరికట్టవచ్చని చెప్పారు. పలు అంశాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. వెస్ట్ జోన్ ట్రాఫిక్ విభాగం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.శ్రీనివాసరావు, పెందుర్తి సబ్ ఇన్‌స్పెక్టర్ గుమ్మడి రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇద్దరు నిందితుల అరెస్టు

పరవాడ: జేఎన్ ఫార్మాసిటీలో స్మైలెక్స్ పరిశ్రమలో దొంగతనానికి పాల్పడిన ఇద్దరిని పరిశ్రమ కార్మికులు పట్టుకొని పరవాడ పోలీసులకు అప్పగించారు. పరిశ్రమలో ఎస్ఎస్ వాల్స్, పైపులను దొంగిలించి పారిపోతున్న ఝార్ఖండ్ రాష్ట్రానికి చెందిన శ్రీకాంత్ కిస్కు, ఒడిశా రాష్ట్రానికి చెందిన బండారి సాహులను గురువారం కార్మికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఇరువురిని అరెస్టు చేసి కేసు నమోదు చేశామని పరవాడ ఎస్ఐ మల్లేశ్వరరావు చెప్పారు.

ప్రజాస్వామ్యానికి ఆయువు పట్టు ఓటు

- ఈఆర్వో శేష శైలజ

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువ తెలియజేస్తూ అవగాహన ర్యాలీలు చేపట్టారు. ఎక్కువ సార్లు ఓటు హక్కు వినియోగించుకున్న సీనియర్ సిటిజన్లను సత్కరించారు.



పరవాడలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు



అత్యధిక సార్లు ఓటు హక్కు వినియోగించుకున్న సిటిజన్లను సన్మానిస్తున్న అధికారులు



పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల కూడలిలో మానవహారం నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

పెందుర్తి: ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ పి.శేష శైలజ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం పెందుర్తి నాలుగు రోడ్ల కూడలి నుంచి జూనియర్ కళాశాల కూడలి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన వారు ఓటు నమోదు చేయించుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఓటు వేయడం దేశ పౌరుడిగా ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ముగ్గులు, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అధిక సార్లు ఓటు వినియోగించుకున్న సీనియర్ సిటిజన్లను సత్కరించారు. సీనియర్ అడ్వకేట్ బి.వి.ఆర్.ఎం బెనర్జీ, తహసీల్దార్ పి.శ్యాంప్రసాద్, ఎన్నికల విభాగం డీటీ వి.అర్జునరావు, వివిధ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గోపాలపట్నం: ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలని బెహరా విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ బెహరా విజయ చైతన్య అన్నారు. నరవలోని బెహరా విద్యాసంస్థల ప్రాంగణంలో వికసిత్ భారత్‌లో భాగంగా జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో యువత ఎక్కువ శాతం ఉన్నారని అన్నారు. వీరంతా ఓటు హక్కు కలిగి ఉండాలని తెలిపారు. దేశ భవిష్యత్తుకు మూల స్తంభాలుగా నిలబడాని పిలుపునిచ్చారు. మంచి నాయకత్వం అందించే శక్తి నేటి యువతపైనే ఉందన్నారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సుకన్య, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ హిందుమతి, బీజేవైఎం రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ సత్యనరసింహరాజు, నగర వైస్ ప్రెసిడెంట్ విమలేష్ జైన్ పాల్గొన్నారు.

- నరవలోని విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ పట్నాయక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఓటే ఆయుధంగా ఉంటుందన్నారు.

సబ్బవరంలో..

సబ్బవరం: మండల కేంద్రంలో సబ్బవరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, గురుకుల పాఠశాల విద్యార్థులతో ఎంపీడీవో కార్యాలయం నుంచి మూడు రోడ్ల కూడలి వరకు ఓటు ఆవశ్యతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రమేష్ నాయుడు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటును అమ్ముకోబోమని నిజమైన ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికి మా ఓటు హక్కును వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏవో షేక్ బాబూరావు, డిప్యూటీ తహసీల్దార్ వెంకట్,ఆర్ఐ వీరయ్యతో పాటు పలు శాఖల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరవాడ: పరవాలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. అధికారులు మంచి వారిని ఎన్నుకుందాం.. దేశ ప్రగతికి బాటలు వేసుకుందాం, ఓటు హక్కు వినియోగం ప్రజాస్వామ్యానికి రక్షణ కవచం వంటి నినాదాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో తహసీల్దారు పి.కనకారావు, ఎంఈవో దివాకరరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.



సబ్బవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీడీవో రమేష్ నాయుడు తదితరులు

అక్కులమ్మ తీర్థానికి ఏర్పాట్లు

పరవాడ: స్థానిక సినిమాహాలు కూడలిలో కొలువుదీరిన సిరపరపు అక్కులమ్మ తీర్థాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామని ఉత్సవ కమిటీ ప్రతినిధులు చెప్పారు. మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహిస్తున్నారు.